PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 16-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 194 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## మమత సర్కార్కు కౌంటెన్ ఆరంభం

- బెంగాల్లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు
- ఎన్నికల వేళ బెంగాల్లో ప్రధాన మంత్రి సుడిగాలి పర్యటన
- రూ. 18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.

### సాంకేతిక సహకారాన్ని అందించేందుకు

## తెలంగాణ సిద్ధం

- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఫలించిన ప్రధాని మోడీ దౌత్య వ్యూహం

- హోర్మూజ్ జలసంధిని దాటిన భారత ఎల్పీజీ ట్యాంకర్!- శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా భారత నావికాదళ యుద్ధనౌకలు



## గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు




- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు

మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు - సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి - వంట గ్యాస్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు - ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు - బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి - మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్

## మహిళలు ఎదగాలి

- మార్పుకు నాయకులు కావాలి గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు..
- ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం
- ఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి సీతక్క



బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు.

## మూసీని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే



'ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు డబ్బుల్లేవుగానీ, రూ.లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులు వస్తాయట' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాష్ట్ర నిర్మాణం గురించి మాట్లాడితే.. నిన్నటి సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి విధ్వంసం గురించి మాట్లాడారని ఎద్దేవా చేశారు. మూసీ అభివృద్ధిపై రాజేంద్రనగర్ పరిధిలోని హిమాయత్సాగర్లో 'పవర్ పాయింట్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## బండి... జగమొండి

"అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు - 11 గంటల్లో 40 కి.మీలు కొనసాగిన పాదయా- మండుటెండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు చేరిన బండి సంజయ్ కలిసి అడుగులో అడుగువేస్తూ నడిచిన కాషాయ శ్రేణులు - దిగ్విజయంగా ముగిసిన "అంజన్న" ఆశీర్వాద యాత్ర



# సంపాదకీయం

## ‘దొర’ వంటి అధికారి దొరకడం కష్టమే!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అధికారిగా ఎనలేని సేవలందించిన హెచ్.జె.దొర మరణం మార్చి 13న సంభవించింది. ఆయనతో అనేక హోదాలలో పనిచేసిన ఎంతోమందికి పోలీసు శాఖలో ఒక శకం ముగిసినట్లనిపించింది....పోలీసులలో ఆయన నిజమైన దొరగా భాసిల్లారు. ‘దొర’ అర్థం మరో విధంగా తీసుకోవటం వీరి విషయంలో కుదరదు. పేరుకు దొరే కానీ పోలీసు శాఖలో మానవత్వంతో పాటు వృత్తి నియమాలు వర్ధిల్లేలా చేసిన అధికారి. ఆయన ఏఎస్పీగా వరంగల్‌లో పనిచేసినా, ఎస్పీగా కృష్ణా జిల్లాలో పనిచేసినా, హైదరాబాద్ డీసీపీ, సీపీగా, డీజీపీగా వివిధ హోదాలలో పనిచేసినా చిరునవ్వు చెరగనివ్వకుండా శాఖాపరంగా కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి అత్యంత నైపుణ్యాన్ని ఎలా పొందారో తెలియదు. కానీ అధికారిగా దొర-- రాజకీయ నాయకులకు, అధికార గణానికీ, చిరుద్యోగులకు, ఏ శాఖలో పనిచేసే వారికైనా అత్యంత ప్రీతిపాత్రుడైన అధికారిగా పేరు తెచ్చుకోవడానికి కారణం... వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం! ఏదీ కష్టం కాదు అని అభిప్రాయపడే వ్యక్తిత్వం-- నిర్ణయాలను సాధికారికంగా అమలుచేసే అనునయంతో కూడిన ఓపిక ఆయన రిటైర్ అయ్యేంతవరకూ చేదోడువాదోడుగా ఉన్నది. అధికారంలో ఉన్న వారిని గౌరవించడం తెలుసుకొని, వారిని నొప్పించకుండా, వారి నిర్ణయాలను మార్చుకొనే రీతిలో ఒప్పించగల సామర్థ్యంతో ఉద్యోగం చేయడం వల్ల దాదాపు అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారు.ఆయన వృత్తిపరంగా అందరికీ సమంగా గౌరవాన్ని ఇవ్వడం తెలుసు! ఆయన ఇంటెలిజెన్స్ విభాగంలో డీఐజీగా ఉన్నప్పుడు, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా పెద్ద బహిరంగసభ పెట్టారు. సభ చివర్లో పెద్ద వర్షం రావడంతో చాలామంది పెద్దవారు, కాంగ్రెస్ నాయకులు కార్ల దగ్గరకు పోలేని పరిస్థితి. అదే విభాగంలో ఎస్పీగా ఉన్న నన్ను చూసి-- “మన కార్లు దగ్గర్లోనే ఉన్నాయిగా! అటు చూడండి, విజయభాస్కరరెడ్డి, రోశయ్య లాంటి వారు వారి వాహనాల కోసం ఎదురుచూస్తున్నారు. అవి ఇప్పట్లో ఈ హడావిడిలో రాలేవు కానీ, వెళ్లి వారికి చెప్పి, మన కార్లలో వారిని పంపించి రండి” అన్నారు. రోశయ్య దగ్గరకు వెళ్లి “మా కార్లు ఉన్నాయి. మీరు డ్రాప్ అయ్యి, తిరిగి పంపించండి” అని చెప్పినప్పుడు... దూరంగా ఉన్న దొరను చూస్తూ-- “అందుకే దొరను అందరూ అభిమానిస్తారు! నేను చూస్తూనే ఉన్నాను. డీఐజీ ఎరేంజ్ చేశారుగా, ఆయనకు థాంక్స్ చెప్పండి” అని మా కార్లలో వెళ్లిపోయారు. దొరలో భేషజాలు లేకుండా, ఏదైనా వృత్తిలో భాగంగా స్వీకరించే మనస్తత్వం ఉండడం చేతనే డీజీపీగా, అయిదు సంవత్సరాలు అప్రతిహతంగా అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో రాణించగలిగారు.నక్సలైట్ల సమస్యను ఎదుర్కోవటంతో పాటు, గ్రేహౌండ్స్ లాంటి సంస్థను ప్రోత్సహించిన అధికారి ఆయన. అన్నిటికంటే, అందరు పోలీసులూ అభిమానించే ‘భద్రత’ ఆర్గనైజేషన్ ఆయన రూపకల్పన చేసినదే! ఏ మాత్రం ఎదురుచూడకుండా, ఎవరి సహాయాన్నీ ఆశించకుండా ఇన్నాళ్లూ పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న సంస్థ ‘భద్రత’. ఇది ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.కొద్ది రోజుల్లో దొర డీజీపీగా చార్జి తీసుకుంటారనుకుంటున్నప్పుడు... ఆదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్-- ఉట్నూర్ పోలీసుస్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేసి, 16 మంది పోలీసులను చంపేశారు. ఒక డీఎస్పీ (కమ్యూనికేషన్స్)ను వరంగల్-- హైదరాబాద్ రోడ్డుమీద ల్యాండ్‌మైన్ పెట్టి చంపేశారు. ఆయన వద్ద తుపాకులు ఉంటాయని వారు అలా చేశారు. ఆయన శాంతిభద్రతలకు సంబంధించిన అధికారి కాకపోవడంతో నక్సలైట్లకు ఆయుధాలు ఏమీ దొరకలేదు. ఆ ఘటనతో పోలీసుల మనోస్థైర్యం మాత్రం బాగా దెబ్బతిన్నది. దొర డీజీపీగా చార్జి తీసుకున్న వెంటనే నక్సలైట్లు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా కరకగూడెం పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి, పదహారు మంది పోలీసులను చంపేసి, ఆయుధాలను ఎత్తుకెళ్లారు. ఇవి చూశాక, పోలీసు అధికారిగా ఎలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందో దొరకు పూర్తిగా అర్థమైంది. ఖమ్మం జిల్లా టూర్ సందర్భంగా ఘటనా స్థలాన్ని ప్రత్యేకంగా పరిశీలించడానికి వెళ్లినప్పుడు ఒక అంశం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో, ‘నక్సలైట్లను ఎదుర్కోవడానికి పోలీసులు సరైన శిక్షణ లేకుండా ఉన్నారు’ అని ఆయనకు అర్థమైంది. అదేంటంటే... ఒక పోలీసు స్టెన్‌గన్‌తో వెళ్తుండడం గమనించి, కారు ఆపి ఆ గన్‌ను ఏ విధంగా ఉపయోగిస్తారో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. కానీ, అతను దాన్ని సరిగ్గా ఉపయోగించలేకపోవడంతో, అతనికి సరైన శిక్షణ లేదు అన్న విషయం దొరకు అవగతమైంది. ఆయుధాలు సరిగ్గా ఉపయోగించలేని పోలీసులు స్టేషన్లను, ప్రజలను ఎలా కాపాడగలరు అన్న ప్రశ్న ఆయనను తొలిచివేసింది. దాంతో ఆయన అన్ని ర్యాంకుల పోలీసులకు ఆయుధాల శిక్షణ కోసం సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించి, శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టారు. డీజీ, బీఎస్ఎఫ్; డీజీ, సీఆర్‌పీఎఫ్ ఈ విషయంలో తగిన సహకారం అందించడం కేవలం దొర చొరవ వల్లనే జరిగింది.

గ్రేహౌండ్స్ అనే ప్రత్యేక దళానికి శిక్షణ కోసం స్పెషల్ సర్వీసెస్ బ్యూరో నుంచి ఎన్.ఎస్.భట్టి అనే నిష్ణాతుడైన రిటైర్డ్ అధికారిని కౌంటర్ ఇన్‌సర్జెంట్ కన్సల్టెంట్‌గా నియమించారు. దాంతో గ్రేహౌండ్స్‌కు సిసలైన శిక్షణ దొరికి, వారు నక్సలైట్ మూమెంట్‌ను నియంత్రించడంలో నిష్ణాతులయ్యారు. దొర ముందు చూపు వల్లే అది సాధ్యపడింది! నక్సల్స్ చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సముచిత గౌరవాన్ని పోలీసు శాఖ ఇచ్చేది. అలా చనిపోయిన వారి అంత్యక్రియలకు సీనియర్ అధికారి హాజరుకావడాన్ని దొర నియమంగా పెట్టడంతో పోలీసులలో మనోధైర్యం బాగా పెరిగింది. ఈ విషయంలో ఎన్నో సహాయక చర్యలు తలపెట్టడంతో దొర హయాంలో పోలీసులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ధైర్యంతో పాటు కలిసికట్టుగా అన్ని సమస్యలను ఎదుర్కొనేలా పోలీసు శాఖను దొర తీర్చిదిద్దారు.గ్రేహౌండ్స్ బలమైన ఫోర్స్‌గా తయారుకావడానికి కారణం-- దొర ఆ దళాన్ని అనేకసార్లు సందర్శించి వారిలో మనోనిబ్బరాన్ని కలిగించారు. వ్యాస్ వంటి సమర్థుడైన అధికారికి డీజీపీగా దొర ఇచ్చిన సహకారంతో గ్రేహౌండ్స్ దేశంలోనే గణనీయమైన ఫైటింగ్ ఫోర్స్‌గా పేరు తెచ్చుకుంది. అరమరికలు లేకుండా ప్రభుత్వానికి అవగాహన కల్పించడం వల్ల అప్పటి ప్రభుత్వం దొరను శాఖాపరంగా ప్రోత్సహించింది. ఆయన అసాధారణ రీతిలో నక్సలైట్లను, మతకల్లోలాలను అదుపుచేశారు.

# మహిళలు ఎదగాలి

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన లి”షీ స్పార్క్ 2026 “లి కార్యక్రమంలో మంత్రి సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని “బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్ములు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్లో ఏర్పాటు చేసిన “ఇందిరా మహిళా శక్తి బజార్” ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధం

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్ మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ ్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం ్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాత్మక భాగస్వామ్యం..మ్యాప్ ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా..‘తెలంగాణ – – టాంజానియా’ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.‘మీ సేవ’ ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, ‘వీ హబ్’ మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక ‘నాలెడ్జ్ పార్ట్నర్’గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ‘డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం’ అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో - హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

# బండి...జగమొండి...

“అంజన్న ఆశీర్వాద యాత్ర” పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులందరితో కలిసి కొండగట్టు అంజన్న సన్నిధికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటానంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు దాదాపు 40 డిగ్రీల మండుటెండను సైతం లెక్క చేయకుండా... మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా, తేనెటీగలు హంగామా సృష్టించినా అదరకుండా బెదరకుండా అన్నీ అధిగమిస్తూ అంజన్న ఆలయ సన్నిధికి చేరుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ తో కలిసి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి అర్ధ రాత్రి 1.30 గంటలకు కరీంనగర్ కు చేరుకున్నారు. మరుసటి ఉదయం 6 గంటలకే లేచి రడీ అయ్యి 7 గంటలకే కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుండే అంజన్న ఆశీర్వాద యాత్రను ప్రారంభిస్తున్న మీడియాతో మాట్లాడారు. అక్కడికి చేరుకున్న నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు,పూల వర్షంతో సంజయ్ కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు కౌన్సిలర్లతోపాటు వేలాది మంది కాషాయ శ్రేణులతో కలిసి కాలినడకన బయలుదేరారు.బూట్లు లేకుండా సాక్సులతోనే మండుటెండలో నడిచిన బండి రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర కావడంతో... బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు వేసుకోలేదు. సన్నిహితులు ఎంత ఒత్తిడి చేసినా బూట్లు వేసుకునేందుకు ససేమిరా అన్నారు. కేవలం సాక్సులతోనే నడక ఆరంభించారు. మండుటెండలో తారు రోడ్డుపై చెప్పులు లేకుండా కొద్దిదూరం నడవాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది. కానీ అవేవీ లేకుండా వట్టి సాక్సులతోనే ఏకంగా 40 కి.మీల మేరకు బండి సంజయ్ నడవడం అందరినీ విస్మయానికి గురి చేసింది. టెన్త్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా... ట్రాఫిక్ జాం కాకుండా యాత్ర ఈరోజే టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడం, 9.30 గంటలకే టెన్త్ పరీక్ష ఆరంభం కావడం... అదే సమయంలో బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర కరీంనగర్ జగిత్యాల హైవేపైకి రావడంతో ట్రాఫిక్ జాం అవుతుందనే ఆందోళన కన్పించింది. కానీ బండి సంజయ్ వేలాది మంది కాషాయ దండుతో హైవేకు ఒకవైపు మాత్రమే.... క్రమశిక్షణతో అటు పాదయాత్ర రక్షక దళం, ఇటు పోలీసుల సాయంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాదయాత్రను కొనసాగించడం విశేషం. ఈ విషయంలో పోలీసులకు పూర్తిగా సహకరించాలని, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పదేపదే బండి సంజయ్ కోరడం గమనార్హం. ఫలితంగా విద్యార్థులకు, వాహనదారులకు పెద్దగా ఇబ్బంది లేకుండా హైవేపై సాఫీగా పాదయాత్ర సాగింది.కోనారావుపేటలో తేనెటీగల కలకలం... లెక్క చేయని బండిసంజయ్ అసలే ఎండా కాలం... 40 డిగ్రీల దాకా ఎండ. మధ్యాహ్నం చెమటలు కక్కుతున్నా లెక్క చేయకుండా బండి సంజయ్ జోష్ తో నడవటం చూసి కాషాయ శ్రేణులంతా మేము సైతం అంటూ అడుగులో అడుగు వేసుకుంటూ కదం తొక్కారు. రామడుగు మండలం కోన్ రావుపేట వద్దకు రాగానే.. అక్కడ భారీ ఎత్తున జనం రావడం....భారీ ఎత్తున డీజే సౌండ్ తో కోలాహలం నెలకొనడం... ఆ జోష్ లో కొందరు కార్యకర్తలు డ్రోన్ ఎగరేయడం... అక్కడే చెట్టుపైనున్న తెనేతుట్టె కదిలి అందులోనుండి తేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు, మరో ముగ్గురు కాషాయ శ్రేణులు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స ఇప్పించారు. అయితే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం తేనెటీగల దాడి చేయకుండా అప్రమత్తమయ్యారు. కాసేపు రోడ్డు పక్కనే ఉన్న బెంచిపై ఆగి సేదదీరారు. పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన అంబులెన్సులో ఉన్న డాక్టర్లు వచ్చి బండి సంజయ్ ను రోటీన్ హెల్త్ చెకప్ చేశారు. కొద్ది నిమిషాల తరువాత అంతా సద్దుమణగడంతో మళ్లీ బండి సంజయ్ తన పాదయాత్రను యాథావిధిగా కొనసాగిం చారు. సాయంత్రం 7 గంటలకు దొంగలమర్రి ఎక్స్ రోడ్ వద్దకు చేరుకున్నారు.

# చలో హైదరాబాద్ పారిశుద్ధ కార్మికులు...

మేకార్తి దినపత్రిక మార్చి 15
గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో చలో హైదరాబాద్ 17వ తారీకు పారిశుద్ధ కార్మికుల హక్కుల పోరాటం గురించి హైదరాబాద్ వెళ్తున్నాం పెండింగ్ వేతనాలు చెల్లించాలి అట్లనే మాకు సీతక్క ఇచ్చిన హామీల ప్రకారం మెయిన్ పేస్టు ద్వారా వేతనాలు చెల్లించాలి పెంచిన వేతనాలు వచ్చే నెలలో ఫస్ట్ ఒకటో తారీకు నెల వేతనాలు చెల్లించాలి మాట తప్పి గ్రామపంచాయతీ తరపున వేతనాలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది దాని ప్రకారం ఫెలో హైదరాబాదు మా అక్కుల పోరాటం ఇక్కడి వరకు ఆగదు ఎక్కడికైనా వెలుతాం సిఐటియు ఆధ్వర్యంలో నాటు నుండి నేటి వరకు పారిశుద్ధ కార్మికులు డిమాండ్స్ కార్మికులకు రావలసినటువంటి హక్కుల కొరకై ఉద్యమం స్టార్ట్ చేసినప్పుడల్లా పాలకవర్గాలు సన్మానాలతో సరిపెడుతున్నారు అయ్యా సన్మానం



అనగానే సంకలు కొడుతున్నారని నేడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం గాని ప్రజా పాలకులు గాని అనుకుంటున్నారు కానీ పరిశుద్ధ కార్మికుల పొట్ట కొడుతున్నారని విషయం మరిచిపోతున్నారు ఆఖరికి రాంచటం మొక్కితివారని దేవుడు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అక్కరకు రాణి జీవితం కుటుంబాన్ని పోషించలేని వేతనం ఉద్యోగ భద్రత లేని ఉద్యోగం కనీసం ఇన్సూరెన్స్ కల్పించని ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి ఏ ప్రభుత్వం వచ్చినా ఒక ముఖ్యమంత్రి 30 రోజుల ప్రణాళిక అంటే మరొక ముఖ్యమంత్రి 99 రోజుల ప్రణాళిక అంటారు గ్రామాల్లో ఉన్న సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎవరికి నచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు పరిశుద్ధ కార్మికులను ఈ సన్మాన కార్యక్రమం ప్రభుత్వం ఎందుకు తలపెట్టింది అంటే రేపు 17వ తారీకు రోజున చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంది కనుక ఇలాంటి కార్యక్రమాలు చానెసక్యంగా తెలివితో అధికార పార్టీ పరిశుద్ధ కార్మికులను మభ్యపెట్టడానికే నేల మీద నిప్పు కలిగినట్టుగా ఆరు నెలల జీతం ఉన్నవారికి మూడు నెలల జీతం మూడు నెలల జీవితంలో ఉన్నవారికి ఒక్క నెల జీతం మంచి గ్రామపంచాయతీలు అయితే సర్పంచ్ సెక్రటరీ మంచివారైతే 300 జీతం కూడా క్లియర్ చేసినారు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అందుకని ఇది గమనించినటువంటి పరిశుద్ధ కార్మికులు అందరూ కూడా దయచేసి 17వ తారీకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మాయమాటలకు కడుపునిండదు గల్లిబెల్లి కథలు చెబుతున్నటువంటి ప్రజా పాలకుల వ్యవహారాలు తిప్పుకొట్టాలని పరిశుద్ధ కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంజాగౌడ్ కోశాధికారి బరిగెల బిక్షపతి ఉపాధ్యక్షురాలు సకులవ్వ ఎల్లవ్వ రాములు బోదయ్య నరసింహులు రాజనర్సు దేవయ్య ఎల్లవ్వ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు .

# బీసీ విద్యార్థి సంఘం పోరు దీక్ష

మేకార్తి దినపత్రిక నిజామా బాద్ జిల్లా ఇన్చార్జ్ కె నాగేష్



ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపుతో విద్యార్థి సంఘంరాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోఈరోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న ఫీజు పోరు దీక్షలో పాల్గొనడానికి బయలుదేరిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ డబ్బులు విడుదల కాకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే ఫీజు రియబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్. కొయ్యాడ శంకర్ బగ్గలి అజయ్ చంద్రకాంత్.సాయన్న బసవ దయానంద్. సందేశ్ సందీప్. నరేష్. శివ. కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మార్చ్ 15 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం వేములవాడ పట్టణంలో ఆరే క్షత్రియ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన "శివాజీ నిత్యన్నదాన సత్రం, భవన" నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భవన నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు

# కాకతీయ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

**- నేదునూరి కనకయ్య తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 15.

ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు.సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు



డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు.ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి,బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం శానిటైజర్ పంపిణీ.

మేకార్తి దినపత్రిక మార్చి 15 గంభీరావుపేట మండల రిపోర్టర్






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు పారిశుద్ధ కార్మికులకు శానిటైజరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఎంపీ ఓ సుధాకర పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ దేవలక్ష్మి, జ్యోతి,సుమలత, వార్డు సభ్యులు శంకర్ దేవయ్య అంజయ్య రాములు శ్రీను పంతం లక్ష్మి ఆరుట్ల లక్ష్మి దొమ్మాట వెన్నెల, తో పాటు వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన ప్రజాప్రతినిధి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నూతన సర్పంచ్ జలగం అరవింద్ రావు

మేకార్తి దినపత్రిక మార్చి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సమాజ శ్రేయస్సు కోసం వార్తా సంస్థలు నిరంతరం కృషి చేయాలని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 'మన ప్రజాప్రతినిధి' పత్రిక మరియు టీవీ ఛానల్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా



ఆవిష్కరించారు. బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 'మన ప్రజాప్రతినిధి' పత్రిక నిరంతరం ప్రజా పక్షాన నిలుస్తూ, బాధ్యతాయుతమైన జర్నలిజం సాగిస్తోందని కొనియాడారు. సామాజిక బాధ్యతతో పనిచేసే పత్రికలు, టీవీ ఛానళ్లకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని తెలిపారు. తన చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పత్రికా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**పాల్గొన్న ప్రతినిధులు:**
ఈ కార్యక్రమంలో 'మన ప్రజాప్రతినిధి' జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పులి మల్లేశం, సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ శ్రీనివాస్, వివిధ వార్డు సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు మరియు ఆశా వర్కర్లకు సన్మానం

మేకార్తి దినపత్రిక మార్చి 15 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యచరణ భాగంగాఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ కార్మికులకు మరియు ఆశా కార్యకర్తలకు కార్యాలయ సిబ్బందికి వారు చేస్తున్న సేవలను గుర్తించి వారికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు అందరూ కలిసి వారిని శాలువాలతో సన్మానించినారు

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

మేకార్తి దినపత్రిక మార్చి 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన దొమ్మాట రాకేష్ ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని అన్నయ్య శేఖర్ స్నేహితులు ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి 9000 రూపాయలు అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రాకేష్ ప్రమాదశవాత్తు మృతి చెందడం బాధాకరం అని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో భూమని బాబు, భూమని మహేందర్, జంగిటి శ్రీకాంత్, జంగిటి ప్రసాద్, బందరుకంటి సురేష్, కాత ప్రశాంత్, జంగిటి శ్రీనివాస్, ఏలూరి రాజేందర్, గోనెపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# లద్నూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక మార్చి 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

లద్నూర్ గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి 54మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు.20మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ కొరకు 5మందిని హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఆపరేషన్ చేసి ఇంటి వద్ద సురక్షితంగా చేర్చుతామని డాక్టర్ తెలిపారు. మిగతా కి దశల వారిగా ఆపరేషన్ పూర్తి చేయబడును.ఇట్టి కంటి వైద్య శిభిరానికి సహకరించిన సర్పంచ్ కి,వార్డ్ మెంబెర్స్ కి,ఇరుటం సంజీవ్ కి గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- ధాన్యం దుర్వినియోగం,అక్రమ నిల్వలపై చర్యలు తప్పవు**
**- పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి**
**- సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సునీత రెడ్డి సమీక్ష**




మేకార్తి దినపత్రిక
రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏ విధమైన అక్రమాలు,నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్ అన్నారు.వనపర్తి మార్చి-14 శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. జిల్లా పరిధిలోని సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ,బాలాజీ,వనపర్తి సీఐ,రత్నం,కొత్తకోట సీఐ, రాంబాబు,జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో చేరేది ??

**- విద్యార్థులు చదువుకోవడానికా పనిచేయడానికా ?**
**- కొల్చారం గురుకుల పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి**

మేకార్తి దినపత్రిక
విద్యార్థులకు పనులు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు.. ఎలా చేసుకో వాలో నేర్పిస్తున్నారు. గురుకుల పాఠశాలలో సిబ్బంది ఉన్న పిల్లలతో పని చేయించడం అంటే వారికి ఇప్పటినుంచి పనులు ఎలా చేసుకోవాలో ఉపా ధ్యాయులు శిక్షణ ఇస్తున్నట్లుగా ఉంది. ఒకవైపు బాల కార్మిక చట్టం అమల్లో ఉన్న 12 సంవత్సరా లలో పిల్లలతో పని చేయించుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తారు. అదే పిల్లలతో పని చేస్తున్న ఉపాధ్యాయులపై ఎందుకు కేసులు నమోదు చేయవద్దు... ఒక్కసారి మేధావి వర్గాలు ఆలోచించాలి. విద్యార్థులు చదువుకోవా ల్సింది కానీ పని చేయవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది. దీనికి నిదర్శనమే మెదక్



జిల్లా మండలం కొల్చారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులచే పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పనిచేయిస్తున్నాడు. మెదక్, సంగారెడ్డి తో పాటు వివిధ జిల్లాల నుండి విద్యార్థులను తమ తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదువుకొని ప్రయోజకులు కావాలని మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశా లలో చదివిస్తున్నారు కానీ అక్కడి పరిస్థితి వేరుగా ఉంది. విద్యార్థుల చేత పాఠశాల ఆవరణలో గడ్డి పిచ్చి మొక్కలతోపాటు చెత్తను ఆరు నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థుల చేత పని చేయిస్తు న్నారు ఇది స్వయంగా ప్రిన్సిపాల్ దగ్గరుండి విద్యా ర్థులతో గమనార్హం.

# త్రివేణీ రాజేశ్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బందారి గూడెం శ్రీరంగాపురం గ్రామంలో శనివారం తోలం సుగుణ సారయ్య దంపతుల కుమారుడు రాజేష్ వివాహము త్రివేణి తో ఘనంగా జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ



ముఖ్యఅతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి వివాహ జీవితంలో అడుగు పెడుతున్న నవ దంపతులకు శు భాకాంక్షలు మరియు ఆశీర్వచనాలను అందజేసినారు వీరు ఇరువురు మంచి విద్యావంతులుగా సమాజంలో గొప్ప స్థాయిలో ఉండి విజ్ఞాన వంతులుగా వారి తల్లిదండ్రుల చేత తీర్చిదిద్దబడి నేడు సమాజంలో గౌరవ స్థానంలో ఉన్నారని వారు వైవాహిక జీవితంలో అన్యోన్య దాంపత్యం జీవితంలో ముందుకు కొనసాగాలని మనసారా ఆశీర్వదించారు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా కొనియాడుతూ విద్యావంతులుగా వారి పిల్లలను తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసినందుకు మంచి జీవితాన్ని సమాజంలో మంచి పౌరులుగా జీవించే యోగ్యతను కల్పించినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళలు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించినారు వీరితోపాటు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వైవాహిక జీవితంలో సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సామాజిక సేవలో ముందుకు కొనసాగే విధంగా దంపతులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ కోరినారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ల మధ్య గ్యాస్ బుకింగ్ కు 45 రోజుల గడువు పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన కొనసాగింపు.

మేకార్తి దినపత్రిక
పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు కేంద్రం బుకింగ్ నిబంధనల్లో కీలక మార్పు చేసింది. ఇప్పటికే రెండు సిలిండర్ల మధ్య బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచిన సర్కారు తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడువును ఏకంగా 45 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతమున్న 25 రోజుల నిబంధ ననే కొనసాగనుంది. ఏదేమైనా కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనతో గ్రామీణ ప్రాంతాల్లోని పెద్ద కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. 5 గురి కంటే ఎక్కువ మంది ఉండే కుటుంబానికి నెలలోపే ఒక గ్యాస్ సిలిండర్ అయిపోయే క్రమంలో మిగతా రోజులకు ఎలా అన్నది ప్రశ్నార్థకం కానుంది. కాగా,




గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ ను నిరోధించడానికే బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచినట్లు రెండు రోజుల క్రితమే కేంద్రం తెలిపింది. గతంలో 55 రోజులకోసారి గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారు.. ఇటీవల 15 రోజులకే గ్యాస్ బుకింగ్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికొచ్చిన నేపథ్యంలోనే నిబంధనలు కఠినతరం చేసినట్లు వెల్లడించింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన, అనంతుల రమేష్ గౌడ్

మేకార్తి దినపత్రిక
చెన్నారావుపేట మండలం ఈనాడు రిపోర్టర్ దొంతి సుమన్, దొంతి సంతోష్, దొంతి సతీష్ గౌడ్ ల సోదరుడు దొంతి సులోచన -శ్రీనివాస్ గౌడ్ ల కుమారుడు కార్తీక్ గౌడ్ వివాహం నర్సంపేట మండలం ద్వారక పేట గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బూర్గు స్వరూప -కట్టయ్య గౌడ్ ల కూతురు సాయి రచన తో శ్రీ ద్వార కన్వెన్షన్ హాల్ లో శనివారం జరిగింది.ఈ వివాహనికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా నాయకులు గూని సాంబయ్య గౌడ్,దూపటి సుమన్ గౌడ్,దొంతి సతీష్ గౌడ్,సంతోష్ గౌడ్,గోపగాని నాగరాజు గౌడ్,గోపగాని చరణ్ గౌడ్,ధోనికెల వెంకట్ గౌడ్,గాదెగోని కుమార్ గౌడ్,బూర్గు సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సందడి

మేకార్తి దినపత్రిక
మందమర్రి లోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలు సింగరేణి హై స్కూల్ కార్మెల్ హై స్కూల్ తవ్వకల్ హై స్కూల్ మందమర్రిలోని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందే వచ్చారు తల్లిదండ్రులు మరియు స్కూలు



ఉపాధ్యాయులు స్కూల్ బస్సులలో అలాగే తల్లిదండ్రులులో బైక్ లపై తీసుకొచ్చి పరీక్షా కేంద్రంల వద్ద దింపడం వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం చాలా సందడిగా మారింది పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు అలాగే మెడికల్ సిబ్బంది కేంద్రాలలో ఉన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ఉన్నారు అలాగే మందమర్రి లోని ప్రముఖ మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ పోలీ సుజాత వారి స్కూల్ పదో తరగతి విద్యార్థులకు పెన్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ ఇచ్చి వారి విద్యార్థులకి ఎగ్జామ్ బాగా రాయాలని సూచనలు సలహాలు విద్యార్థులకు ఇచ్చారు

# ఎంపీ వద్దిరాజు దివంగత పొదిల విజయలక్ష్మీకి ఘన నివాళులు

మేకార్తి దినపత్రిక



ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మీ శుక్రవారం దివంగతులయ్యారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు,కాపు జేఏసీ ఛైర్మన్ చందు జనార్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితర ప్రముఖులు శనివారం ఉదయం వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.స్వర్గీయ విజయలక్ష్మీ అంతిమయాత్రలో పార్థివదేహాన్ని ఉంచిన పాడేను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.దివంగత విజయలక్ష్మీ భర్త దేవేందర్, కుమారుడు రవికుమార్,కుమార్తె శైలజ, వారి కుటుంబ సభ్యులను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు,జనార్ధన్, రామారావు, పోలీస్ అధికారులు రామోజీ రమేష్,సాధుల సారంగపాణి,ఎక్సైజ్ శాఖ అధికారి శ్యామ్,బీఆర్ఎస్ నాయకుడు బచ్చు విజయ్ కుమార్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చైర్మన్ ఇంగిలే రామారావు

మేకార్తి దినపత్రిక
ఇల్లంతకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. బ్రహ్మోత్సవాల



సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశమున్నందున ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నామని, దేవాలయానికి రంగులు వేయిస్తున్నామని చెప్పారు.ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6న ఏకాంత సేవతో ముగుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో ప్లాస్టిక్ నిషేధం అమలు

**పర్యాటకులు ప్లాస్టిక్ రహిత అడవుల పరిరక్షణకు సహకరించాలని సూచన**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద అటవీశాఖ అధికారులు ప్లాస్టిక్ ఫ్రిస్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం అడవి ప్రాంతంలోకి ప్రవేశించే



వాహనాలను చెక్పోస్ట్ వద్ద ఆపి తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వస్తువులను గుర్తించి వాటి గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. నల్లమల టైగర్ రిజర్వ్ లో ప్లాస్టిక్ వినియోగం వల్ల వన్య ప్రాణులకు మరియు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులు తెలియజేశారు. అడవుల గుండా శ్రీశైలం ప్లాస్టిక్ రహిత అడవుల పరిరక్షణకు సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, ప్లాస్టిక్ ఫ్రిస్కింగ్ స్పెషల్ టీం, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా గారి ఆదేశాల మేరకు సీసీ రోడ్లు కు టెంకాయ కొట్టి ప్రారంభించిన మండల ప్రెసిడెంట్ దుర్గారెడ్డి

మేకార్తి దినపత్రిక



ఇసోజీపేట్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎల్ విజేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రవికుమార్, వార్డ్ నరేంద్ర మెంబెర్స్, మరియు పుల్కల్ మండల్ అధ్యక్షులు దుర్గ రెడ్డి, రాంచంద్ర రెడ్డి నాయకుని గోవర్ధన్ గారు, ఎస్ గణపతి కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ రవి కుమార్ మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య , పార్టీ సీనియర్ నాయకులు సుకెందర్ రెడ్డి టీ యాదయ్య, లక్ష్మణ్ రెడ్డి, ఎండీ చంద్ పాషా, పండరి ఎండీ అక్బర్ ఎం రాజు, వి రాములు, జె సతీష్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సర్పంచ్ పై తప్పుడు ఆరోపణలు సరికాదు.

**- ప్రజా పాలన పేరు చెప్పుకుంటూ ప్రభుత్వం గ్రామాభివృద్ధి నిధులను విడుదల చేయడం లేదు...**

**- 7వార్డు మెంబర్ కోర్ర సువాలి...**

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచ్ యాట సుధాకర్ పై కొందరు అధికార పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకొని చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని ఏడవ వార్డ్ నెంబర్ కోర్ర సువాలి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రజా పాలన పేరు చెప్పుకుంటూ కనీసం గ్రామ అభివృద్ధికి కోసం ఎలాంటి నిధులను విడుదల చేయకపోవడం సిగ్గుచేటనీ అన్నారు.అయిన గ్రామంలో ఉన్న సర్పంచులు అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని కొందరు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని ఇప్పటికైనా జల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్ల విస్తరణ కరెంటు పోల్స్ లను ఏ ఒక్క వెహికల్ కు తగలకుండా పెద్ద పోల్స్ వేయడం జరుగుతుంది. అందులో భాగంగా కాంట్రాక్టు చేస్తున్న వ్యక్తి ఆలస్యం జరుగుతుంది.జల్లి తండ అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని కొందరు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం



చేయడం సబబు కాదని సర్పంచ్ కరెంట్ ఏఈ తో మాట్లాడి పాత కేబుల్ తీసేసి కొత్త కేబుల్ లైన్ వేయడానికి కృషి చేయడం జరుగుతుందని ఇది గమనించిన తండావాసులు ఆరోపణలు చేసిన వ్యక్తి పై విమర్శలు చేస్తున్న పట్టనట్లు వ్యవహరిస్తూన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ పై ఆరోపణలు మానుకోవాలని లేదంటే తండావాసులు బుద్ధి చెప్పాల్సిన అవసరం వస్తుందని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా తమ ప్రభుత్వమే ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేలా వారి నాయకులకు చెప్పి గ్రామాభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేయాలి తప్ప అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచ్ లపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారు. ముందు ముందు కూడా చీదరించుకోకుండా అభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. గ్రామంలో మొత్తం వీధి వీధినా ఏర్పాటు చేసిన వీధిలైట్లు మరియు తండాలో వెలుగుతున్న వీధిలైట్లను చూపుతున్న ఏడవ వార్డు మెంబర్ కోర్ర సువాలి.

## జిల్లా. జోగిపేట్ లోవామ్మో.. పొట్టు పొట్టు కొట్టుకున్నార.

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లాలో మహిళలు పొట్టు పొట్టు కొట్టుకున్నారు. జోగిపేటలో డ్వాక్రా మహిళల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. బ్యాంకు రుణాల వాయిదాల చెల్లింపుల విషయంలో తలెత్తిన వివాదంతో కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు మహిళలు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# నల్లమలలో దత్తత గ్రామాల అభివృద్ధిపై ఆరా తీసిన గవర్నర్

**- గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర చర్చ**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అధికారులతో సమగ్ర చర్చ నిర్వహించారు. ఆయన శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున



స్వామి అమ్మవార్లను దర్శించుకుని అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో భాగంగా అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని టూరిజం మృగవాని గెస్ట్ హౌస్ లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల అడవుల్లో గవర్నర్ దత్తత తీసుకున్న చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సోలార్ విద్యుత్ తాగునీటి సదుపాయాలు నిధుల వినియోగం ఇందిరమ్మండ్ల నిర్మాణాలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల తదితర వివరాలు జిల్లా కలెక్టర్ మాధవ సంతోష్ గవర్నర్ కు వివరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న సహజ వనరులు, జలపాతాలు, వన్య మృగాలు, చారిత్రక కట్టడాలు అదేవిధంగా ఏకో టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలపై అధికారులు గవర్నర్ కు సమాచారం అందించారు. ఈ సందర్భంగా నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సెంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రం తన జ్ఞాపికగా జిల్లా కలెక్టర్ సంతోష్ రాష్ట్ర గవర్నర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ఆర్డిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**- డీసీసీ అధ్యక్షులు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈసంపల్లి బుచ్చయ్య గృహానికి ధర్మారం గ్రామానికి చెందిన ఈసంపల్లి బుచ్చయ్య కుమారుని వివాహ వేడుకకు వారి నివాసానికి వెళ్లి, వరుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.శుభమస్తు గార్డెన్స్ (భీమారం) సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన చింతల సమ్మయ్య కుమార్తె వివాహనికి భీమారం లోని శుభమస్తు గార్డెన్స్ లో హాజరై వధూవరులను దీవించారు.గవిచెర్ల సర్పంచ్ సదయ్య నివాసానికి సంగెం మండలం గవిచెర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య కుమార్తె వివాహం రేపు ఉన్న నేపథ్యంలో నేడు వారి నివాసానికి వెళ్లి సదయ్య కుటుంబసభ్యులను వధువుకు కలిసి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.హెచ్.ఆర్.ఎస్.గార్డెన్ (హంటర్ రోడ్) గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన దూలం పవన్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు సంబరాలు నరేంద్ర మోడీకి పాలాభిషేకం

మేకార్తి దినపత్రిక



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం కింద 22వ విడతగా దేశం మొత్తం 18,600 కోట్లకు పైగా రూపాయలను 2000 రూపాయల చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
వాంకిడి మండలంలోని రైతుల ఆధ్వర్యంలో బిజెపి వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేశ్ మరియు మండల యువ నాయకులు దుర్గం ప్రశాంత్ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా బిజెపి నాయకులు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ?6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం వల్ల రైతులకు కొంత వరకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనరల్ సెక్రటరీ రామగిరి విశాల్ మేంగ్రే శ్రీకాంత్ ఉపాధ్యక్షులు దేనవేని గొల్ల , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దుర్గం వానేష్ , సీనియర్ నాయకులు రాజేశ్వర్ వెంకటయ్య , గూలబ్ ఆకాశ్, నిఖిల్, నాగేశ్, నాగరాజ్ మరియు నాగ రైతు సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రాన్స్ ఫార్మర్ పునర్నిర్మాణం కోసం అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**- ఇచ్చిన మాట ప్రకారం హామీ నెరవేర్చుకున్నాడని గ్రామస్తులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి 1979లో మహేంద్ర కరెంటు సౌకర్యం కల్పిస్తే గ్రామ విస్తరణ జరిగి అసౌకర్యంగా ఈ ట్రాన్స్ ఫార్మర్ ఊరు మధ్యలోకి రావడం వల్ల ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రమాదకరంగా గ్రామ మధ్యలో ట్రాన్స్ఫార్మర్ ఉండి ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం కోసం మాచారం గ్రామానికి వచ్చినప్పుడు ట్రాన్స్ఫార్మర్ తానే స్వయంగా చూసి నేను గెలిచిన తర్వాత ట్రాన్స్ఫార్మర్ నుండి గ్రామస్తులకు రక్షణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ట్రాన్స్ఫార్మర్ వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా దాని ఎత్తును పెంచి సౌకర్యం అందంగా ఉండే విధంగా పునర్నిర్మాణం జరగాలని అధికారులను ఆదేశించడంతో ఈరోజు మాచారం గ్రామంలో పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంత ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాగమయ్య దేవాలయానికి భూమిపూజ నిర్వహించిన, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్.

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నాగమయ్య దేవాలయానికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించడం జరిగింది.లింగాపురం గ్రామానికి చెందిన గుర్రం సాంబయ్య - బుచ్చమ్మ దంపతులు దేవాలయం నిర్మాణానికి స్థలం ఇవ్వగా లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ తమ తల్లి గారైన క్రీశే,, తప్పేట లక్ష్మి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో దేవాలయం నిర్మించడానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ పురం అనిత రాంబాబు,చిన్న గురిజాల సర్పంచ్ రాగిరి కమలాకర్,విభూది శివకుమార్,మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ మేరుగు యాకయ్య,దుంకదువ్వ రంజిత్,గోపతి కొమురయ్య,తలబోయిన రాజు,వెంగళదాసు రామ్మూర్తి,లక్ష్మినారాయణ, ఎలుగోయ అశోక్,ఇందూరి రాజు,ముత్యాల శ్రీనివాస్,నామోజు భాస్కర్,బ్రాహ్మచారి,రాయరాకుల కర్ణాకర్,ఆరెల్లి కుమారస్వామి,బొడ్డుపెల్లి కుమారస్వామి,చీకటి చిరంజీవి,తప్పేట సూరయ్య, స్వామి,కారోబార్ లచ్చన్న,ఎఫ్ఏ తప్పేట రమేష్,చిప్ప భీమరాజు,బొంత బిక్షపతి,తాళ్లపెల్లి కట్టయ్య,తప్పేట చరణ్,పూజారులు శివకృష్ణ చారి,కౌశిక్,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవస్థాన నిర్మాణానికి విరాళం

**- లక్ష 116లు విరాళం ఇచ్చిన బూర మనోహర్ గౌడ్**

మేకార్తి దినపత్రిక



గౌడ కులస్థుల ఆరాధ్యదైవమైన రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో రాణిస్తారని విశాంత్రి ఆర్టీవో బూర మనోహర్ గౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేం ద్రంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర, రేణుక ఎల్లమ్మ దేవత దేవాయంను పరిశీలించి తన కుటుంబం తరుపున రూ. లక్ష 116లు విరాళంగా ఆలయ కమిటీ బృందంకు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దేవత దేవాలయం ప్రతి గ్రామంలో నిర్మించుకొని నిత్యం ఆరాధన చేస్తే అమ్మవారి అనుగ్రంతో చేసే ప్రతి పనిలో రాణిస్తారని అన్నారు. గీత కార్మికులకు ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహంతో విద్యార్థులు విద్యలో, వ్యాపారులు వ్యాపారంలో, రైతులు వ్యవసాయ రంగాల్లో రాణిస్తారు. అందరు భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అనుగ్రహంకు పాత్రులు కావాలన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగే ప్రతి ఉత్సవంలో పాల్గొంటాని బూర మనోహర్ గౌడ్ అన్నారు. ఆయనతో పాటు పొగాకుల రమేష్గౌడ్, బూర మహేంద్రర్, గుర్రం ప్రభాకర్ వల్లాల రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు కొండముచ్చు వేషధారణ

**- పంటలను ధ్వంసం చేస్తున్నడంతో బెంబేలెత్తిపోతున్న రైతులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో నల్లమల ప్రాంత గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లపై పడి ప్రజలను గాయపరచడమే కాకుండా వ్యవసాయ పొలాల్లో పంటలను కూడా ధ్వంసం చేస్తుండడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల దాడుల భయంతో మారిపోయాయని ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోకి ప్రవేశించిన కోతులను తరిమికొట్టేందుకు కొందరు కొండముచ్చు వేషధారణలు వేసి ప్రయత్నిస్తున్న కూడా ఫలితం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదను నివారించడం కోసం ప్రభుత్వం వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. మరొక 20 రోజుల్లో పాఠశాలలకు ఎండాకాలం సెలవులు రావడంతో విద్యార్థులు కూడా గ్రామాల్లోకి వస్తారు. కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు ఇవ్వాలి

- పెండింగ్ ఉపాధి హామీ బిల్లులు ఇవ్వకపోతే ఎలా పని చేయాలి
- పని ప్రదేశాలలో కనీస ఎంసౌకర్యాలు కల్పించాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు డిమాండ్

మేకార్తి దినపత్రిక

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 8 వారాల నుండి పెండింగ్ లో ఉన్నావు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని, ఉపాధి హామీ బిల్లులు ఇవ్వకపోతే ఎలా పని చేయాలి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో పలు గ్రామాలలో పర్యటించడం పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగిందిలిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి నాయకురాలు సునీత, రాజమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ మని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు....





## నిరు పెద కుటుంబానికి కంఠ రెడ్డి చేయూత



మేకర్తి దినపత్రిక15 మార్చ్ మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము రిపోర్టర్ రాము.

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం కల్వకుంట సర్పంచ్ అందె కొండల్ రెడ్డి గారి ద్వారా నిరుపేద కుటుంబం కర్రెల్ల లక్ష్మీ కూతురు వివాహం అని తెలుసుకొని స్పందించి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డిగారు .5000 రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు . ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ శ్యామలమల్లేశం వార్డు మెంబర్లు మహిపాల్ , లక్ష్మణ్ , హాజీ, జోగేల్లి రాజు ,రాము , స్థానిక నాయకులు పాల్గొన్నారు

## సేఫ్టీ ఎక్కడ.... ప్రమాదం జరిగితే బాధ్యులెవరు....?

మేకార్తి దినపత్రిక



భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు సందర్భంగా సారపాక ప్రధాన ముక్కు ద్వారానికి రంగులు వేస్తూ ఉన్నారు. సదర్ కాంట్రాక్టర్ ఎటువంటి సేఫ్టీ లేకుండా నిర్లక్ష్యంగా రంగులు వేసే వర్కర్లకు సేఫ్టీ ప్రికాషన్స్ పాటించకుండా పనులు చేపిస్తూ ఉన్నాడు. పైనున్న వ్యక్తి పొరపాటున జారిపడితే ప్రమాదంలో అతను మృతిచెందితే బాధ్యులు ఎవరు. సేఫ్టీ ప్రకాశం పాటించకుండా నిర్లక్ష్యంగా పనులు చేపిస్తున్న సోదర కాంట్రాక్టర్ పై తగిన చర్యలు చేపట్టాలని మరోసారి ఇటువంటి సంఘటనలు కొనరావడం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు పలువురు కోరుతున్నారు. అంత ఎత్తులో పని చేస్తున్న కార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు గాని సూచనలు గాని ఇవ్వకుండా కేవలం నామమాత్రంగా నిచ్చెన పై ఎక్కించి రంగులు ద్వితీయ కార్యక్రమం చేపట్టారు. ఇది ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు వినిపిస్తూ ఉన్నాయి. కార్మికులంటే వారి ప్రాణాలంటే లెక్క లేదా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

## మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు దుర్మరణం

మేకార్తి దినపత్రిక



మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ను అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్పై ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులు హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి వాసులుగా తెలిసింది.

## పారిశుద్ధ కార్మికులకు మెరుగైన వైద్య శిబిరం





మేకార్తి దినపత్రిక మార్చి 15 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బశీదనకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఈ కార్యక్రమంలో భాగంగా బదనకల్ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ పారిశుద్ధ కార్మికులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్ , తో పాటు వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## " పటాన్ చెరులో దారుణం.. నిద్రిస్తున్న జంటను హత్యచేసిన దుండగులు

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న దంపతులను గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దొంగచింత తండాకు చెందిన సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) దంపతులు జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం నగరానికి వలస వచ్చారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో వాచ్‌మెన్లుగా చేరి, అక్కడే నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం పనుల కోసం వచ్చిన నిర్మాణ సిబ్బంది, దంపతులు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ జంట హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన తాటి

మేకార్తి దినపత్రిక




దమ్మపేట మండలం గడుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అద్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు. అలానే మన అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారి ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతున్నాయని అన్నారు.

## మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ తో మొక్కలు నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ మౌనిక దంపతుల అబ్బాయిలు అర్జున్ ఆదిత్య, అమ్మాయి అక్షర వారి జన్మదినామ పురస్కరించుకొని నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పర్యావరణం పరిరక్షణ కొరకు పచ్చని చెట్లు పెరిగి మంచి వాతావరణం అందించాలన్న ఉద్దేశంతో సైనికుడు చింతకింది శివకృష్ణ ఇంటి ఆవరణంలో మారేడు నేరేడు ఉసిరి గణపాల మొక్కలను నాటించి పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు శివకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ సమ్మయ్య మా ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉంది. మా ముగ్గురు పిల్లల జన్మదిన సందర్భంగా మాతో మొక్కలను నాటించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేయడం యువతకు ఆదర్శంగా ఉంటుంది. ఇతని సేవ దేశానికి ఆదర్శనీయమని సమ్మయ్యను అభినందించారు.

## కోదండ స్వామి ఆలయానికి వేలం ద్వారా రూ.1.69 లక్షల ఆదాయం

- ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వేలం పాట

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ లింగాల మండల కేంద్రంలో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వేలంపాట భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టిందని ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెలలో జరిగే శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆవరణలో టెంకాయల విక్రయం మరియు తైబజార్ హక్కుల కోసం శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో టెంకాయల విక్రయం హక్కు రూ. 1,31,000 లకు అదేవిధంగా తైబజార్ హక్కుల కోసం రూ. 38,000 లకు కైవసం చేసుకున్నారని శ్రీరామ స్వచ్ఛంద సంస్థ సేవ నిర్వాహకులు తెలిపారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఇట్టి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 16-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 194 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## మమత సర్కార్కు
# కౌంటెన్ ఆరంభం

- బెంగాల్లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు
- ఎన్నికల వేళ బెంగాల్లో ప్రధాన మంత్రి సుడిగాలి పర్యటన
- రూ. 18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.

## సాంకేతిక సహకారాన్ని అందించేందుకు
# తెలంగాణ సిద్ధం

- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు



అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఫలించిన ప్రధాని మోడీ దౌత్య వ్యూహం

- హోర్ముజ్ జలసంధిని దాటిన భారత ఎల్పీజీ ట్యాంకర్!- శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా భారత నావికాదళ యుద్ధనౌకలు



# గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు



- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు

మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు - సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి - వంట గ్యాస్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు - ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం్న రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు - బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి - మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్

## మహిళలు
# ఎదగాలి

- మార్పుకు నాయకులు కావాలి గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు..
- ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం
- ఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి సీతక్క



బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు.

## మూసీని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే



'ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు డబ్బుల్లేవుగానీ, రూ.లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులు వస్తాయట' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాష్ట్ర నిర్మాణం గురించి మాట్లాడితే.. నిన్నటి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం గురించి మాట్లాడారని ఎద్దేవా చేశారు. మూసీ అభివృద్ధిపై రాజేంద్రనగర్ పరిధిలోని హిమాయత్‌సాగర్‌లో 'పవర్ పాయింట్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# బండి... జగమొండి

"అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు - 11 గంటల్లో 40 కి.మీలు కొనసాగిన పాదయా- మండుటెండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు చేరిన బండి సంజయ్ కలిసి అడుగులో అడుగువేస్తూ నడిచిన కాషాయ శ్రేణులు - దిగ్విజయంగా ముగిసిన "అంజన్న" ఆశీర్వాద యాత్ర



# సంపాదకీయం

## ‘దొర’ వంటి అధికారి దొరకడం కష్టమే!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అధికారిగా ఎనలేని సేవలందించిన హెచ్.జె.దొర మరణం మార్చి 13న సంభవించింది. ఆయనతో అనేక హోదాలలో పనిచేసిన ఎంతోమందికి పోలీసు శాఖలో ఒక శకం ముగిసినట్లనిపించింది....పోలీసులలో ఆయన నిజమైన దొరగా భాసిల్లారు. ‘దొర’ అర్థం మరో విధంగా తీసుకోవటం వీరి విషయంలో కుదరదు. పేరుకు దొరే కానీ పోలీసు శాఖలో మానవత్వంతో పాటు వృత్తి నియమాలు వర్ధిల్లేలా చేసిన అధికారి. ఆయన ఏఎస్పీగా వరంగల్‌లో పనిచేసినా, ఎస్పీగా కృష్ణా జిల్లాలో పనిచేసినా, హైదరాబాద్ డీసీపీ, సీపీగా, డీజీపీగా వివిధ హోదాలలో పనిచేసినా చిరునవ్వు చెరగనివ్వకుండా శాఖాపరంగా కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి అత్యంత నైపుణ్యాన్ని ఎలా పొందారో తెలియదు. కానీ అధికారిగా దొర-- రాజకీయ నాయకులకు, అధికార గణానికీ, చిరుద్యోగులకు, ఏ శాఖలో పనిచేసే వారికైనా అత్యంత ప్రీతిపాత్రుడైన అధికారిగా పేరు తెచ్చుకోవడానికి కారణం... వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం! ఏదీ కష్టం కాదు అని అభిప్రాయపడే వ్యక్తిత్వం-- నిర్ణయాలను సాధికారికంగా అమలుచేసే అనునయంతో కూడిన ఓపిక ఆయన రిటైర్ అయ్యేంతవరకూ చేదోడువాదోడుగా ఉన్నది. అధికారంలో ఉన్న వారిని గౌరవించడం తెలుసుకొని, వారిని నొప్పించకుండా, వారి నిర్ణయాలను మార్చుకొనే రీతిలో ఒప్పించగల సామర్థ్యంతో ఉద్యోగం చేయడం వల్ల దాదాపు అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారు.ఆయన వృత్తిపరంగా అందరికీ సమంగా గౌరవాన్ని ఇవ్వడం తెలుసు! ఆయన ఇంటెలిజెన్స్ విభాగంలో డీఐజీగా ఉన్నప్పుడు, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా పెద్ద బహిరంగసభ పెట్టారు. సభ చివర్లో పెద్ద వర్షం రావడంతో చాలామంది పెద్దవారు, కాంగ్రెస్ నాయకులు కార్ల దగ్గరకు పోలేని పరిస్థితి. అదే విభాగంలో ఎస్పీగా ఉన్న నన్ను చూసి-- “మన కార్లు దగ్గర్లోనే ఉన్నాయిగా! అటు చూడండి, విజయభాస్కరరెడ్డి, రోశయ్య లాంటి వారు వారి వాహనాల కోసం ఎదురుచూస్తున్నారు. అవి ఇప్పట్లో ఈ హడావిడిలో రాలేవు కానీ, వెళ్లి వారికి చెప్పి, మన కార్లలో వారిని పంపించి రండి” అన్నారు. రోశయ్య దగ్గరకు వెళ్లి “మా కార్లు ఉన్నాయి. మీరు డ్రాప్ అయ్యి, తిరిగి పంపించండి” అని చెప్పినప్పుడు... దూరంగా ఉన్న దొరను చూస్తూ-- “అందుకే దొరను అందరూ అభిమానిస్తారు! నేను చూస్తూనే ఉన్నాను. డీఐజీ ఎరేంజ్ చేశారుగా, ఆయనకు థాంక్స్ చెప్పండి” అని మా కార్లలో వెళ్లిపోయారు. దొరలో భేషజాలు లేకుండా, ఏదైనా వృత్తిలో భాగంగా స్వీకరించే మనస్తత్వం ఉండడం చేతనే డీజీపీగా, అయిదు సంవత్సరాలు అప్రతిహతంగా అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో రాణించగలిగారు.నక్సలైట్ల సమస్యను ఎదుర్కోవటంతో పాటు, గ్రేహౌండ్స్ లాంటి సంస్థను ప్రోత్సహించిన అధికారి ఆయన. అన్నిటికంటే, అందరు పోలీసులూ అభిమానించే ‘భద్రత’ ఆర్గనైజేషన్ ఆయన రూపకల్పన చేసినదే! ఏ మాత్రం ఎదురుచూడకుండా, ఎవరి సహాయాన్నీ ఆశించకుండా ఇన్నాళ్లూ పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న సంస్థ ‘భద్రత’. ఇది ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.కొద్ది రోజుల్లో దొర డీజీపీగా చార్జి తీసుకుంటారనుకుంటున్నప్పుడు... ఆదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్-- ఉట్నూర్ పోలీసుస్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేసి, 16 మంది పోలీసులను చంపేశారు. ఒక డీఎస్పీ (కమ్యూనికేషన్స్)ను వరంగల్-- హైదరాబాద్ రోడ్డుమీద ల్యాండ్‌మైన్ పెట్టి చంపేశారు. ఆయన వద్ద తుపాకులు ఉంటాయని వారు అలా చేశారు. ఆయన శాంతిభద్రతలకు సంబంధించిన అధికారి కాకపోవడంతో నక్సలైట్లకు ఆయుధాలు ఏమీ దొరకలేదు. ఆ ఘటనతో పోలీసుల మనోస్థైర్యం మాత్రం బాగా దెబ్బతిన్నది. దొర డీజీపీగా చార్జి తీసుకున్న వెంటనే నక్సలైట్లు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా కరకగూడెం పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి, పదహారు మంది పోలీసులను చంపేసి, ఆయుధాలను ఎత్తుకెళ్లారు. ఇవి చూశాక, పోలీసు అధికారిగా ఎలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందో దొరకు పూర్తిగా అర్థమైంది. ఖమ్మం జిల్లా టూర్ సందర్భంగా ఘటనా స్థలాన్ని ప్రత్యేకంగా పరిశీలించడానికి వెళ్లినప్పుడు ఒక అంశం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో, ‘నక్సలైట్లను ఎదుర్కోవడానికి పోలీసులు సరైన శిక్షణ లేకుండా ఉన్నారు’ అని ఆయనకు అర్థమైంది. అదేంటంటే... ఒక పోలీసు స్టెన్‌గన్‌తో వెళ్తుండడం గమనించి, కారు ఆపి ఆ గన్‌ను ఏ విధంగా ఉపయోగిస్తారో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. కానీ, అతను దాన్ని సరిగ్గా ఉపయోగించలేకపోవడంతో, అతనికి సరైన శిక్షణ లేదు అన్న విషయం దొరకు అవగతమైంది. ఆయుధాలు సరిగ్గా ఉపయోగించలేని పోలీసులు స్టేషన్లను, ప్రజలను ఎలా కాపాడగలరు అన్న ప్రశ్న ఆయనను తొలిచివేసింది. దాంతో ఆయన అన్ని ర్యాంకుల పోలీసులకు ఆయుధాల శిక్షణ కోసం సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించి, శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టారు. డీజీ, బీఎస్‌ఎఫ్; డీజీ, సీఆర్‌పీఎఫ్ ఈ విషయంలో తగిన సహకారం అందించడం కేవలం దొర చొరవ వల్లనే జరిగింది.

గ్రేహౌండ్స్ అనే ప్రత్యేక దళానికి శిక్షణ కోసం స్పెషల్ సర్వీసెస్ బ్యూరో నుంచి ఎన్.ఎస్.భట్టి అనే నిష్ణాతుడైన రిటైర్డ్ అధికారిని కౌంటర్ ఇన్‌సర్జెంట్ కన్సల్టెంట్‌గా నియమించారు. దాంతో గ్రేహౌండ్స్‌కు సిసలైన శిక్షణ దొరికి, వారు నక్సలైట్ మూమెంట్‌ను నియంత్రించడంలో నిష్ణాతులయ్యారు. దొర ముందు చూపు వల్లే అది సాధ్యపడింది! నక్సల్స్ చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సముచిత గౌరవాన్ని పోలీసు శాఖ ఇచ్చేది. అలా చనిపోయిన వారి అంత్యక్రియలకు సీనియర్ అధికారి హాజరుకావడాన్ని దొర నియమంగా పెట్టడంతో పోలీసులలో మనోధైర్యం బాగా పెరిగింది. ఈ విషయంలో ఎన్నో సహాయక చర్యలు తలపెట్టడంతో దొర హయాంలో పోలీసులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ధైర్యంతో పాటు కలిసికట్టుగా అన్ని సమస్యలను ఎదుర్కొనేలా పోలీసు శాఖను దొర తీర్చిదిద్దారు.గ్రేహౌండ్స్ బలమైన ఫోర్స్‌గా తయారుకావడానికి కారణం-- దొర ఆ దళాన్ని అనేకసార్లు సందర్శించి వారిలో మనోనిబ్బరాన్ని కలిగించారు. వ్యాస్ వంటి సమర్థుడైన అధికారికి డీజీపీగా దొర ఇచ్చిన సహకారంతో గ్రేహౌండ్స్ దేశంలోనే గణనీయమైన ఫైటింగ్ ఫోర్స్‌గా పేరు తెచ్చుకుంది. అరమరికలు లేకుండా ప్రభుత్వానికి అవగాహన కల్పించడం వల్ల అప్పటి ప్రభుత్వం దొరను శాఖాపరంగా ప్రోత్సహించింది. ఆయన అసాధారణ రీతిలో నక్సలైట్లను, మతకల్లోలాలను అదుపుచేశారు.

# మహిళలు ఎదగాలి

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన లి”షీ స్పార్క్ 2026 “లి కార్యక్రమంలో మంత్రి సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని “బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్లో ఏర్పాటు చేసిన “ఇందిరా మహిళా శక్తి బజార్” ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధం

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్ మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాత్మక భాగస్వామ్యం..మ్యాప్ ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా..‘తెలంగాణ -- టాంజానియా’ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.‘మీ సేవ’ ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, ‘వీ హబ్’ మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక ‘నాలెడ్జ్ పార్ట్నర్’గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ‘డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం’ అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా ముబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో - హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

# బండి...జగమొండి...

“అంజన్న ఆశీర్వాద యాత్ర” పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులందరితో కలిసి కొండగట్టు అంజన్న సన్నిధికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటానంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు దాదాపు 40 డిగ్రీల మండుటెండను సైతం లెక్క చేయకుండా... మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా, తేనెటీగలు హంగామా సృష్టించినా అదరకుండా బెదరకుండా అన్నీ అధిగమిస్తూ అంజన్న ఆలయ సన్నిధికి చేరుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ తో కలిసి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి అర్ధ రాత్రి 1.30 గంటలకు కరీంనగర్ కు చేరుకున్నారు. మరుసటి ఉదయం 6 గంటలకే లేని రడీ అయ్యి 7 గంటలకే కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుండే అంజన్న ఆశీర్వాద యాత్రను ప్రారంభిస్తున్న మీడియాతో మాట్లాడారు. అక్కడికి చేరుకున్న నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు,పూల వర్షంతో సంజయ్ కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు కౌన్సిలర్లతోపాటు వేలాది మంది కాషాయ శ్రేణులతో కలిసి కాలినడకన బయలుదేరారు.బూట్లు లేకుండా సాక్సులతోనే మండుటెండలో నడిచిన బండి రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర కావడంతో... బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు వేసుకోలేదు. సన్నిహితులు ఎంత ఒత్తిడి చేసినా బూట్లు వేసుకునేందుకు ససేమిరా అన్నారు. కేవలం సాక్సులతోనే నడక ఆరంభించారు. మండుటెండలో తారు రోడ్డుపై చెప్పులు లేకుండా కొద్దిదూరం నడవాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది. కానీ అవేవీ లేకుండా వట్టి సాక్సులతోనే ఏకంగా 40 కి.మీల మేరకు బండి సంజయ్ నడవడం అందరినీ విస్మయానికి గురి చేసింది. టెన్త్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా... ట్రాఫిక్ జాం కాకుండా యాత్ర ఈరోజే టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడం, 9.30 గంటలకే టెన్త్ పరీక్ష ఆరంభం కావడం... అదే సమయంలో బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర కరీంనగర్ జగిత్యాల హైవేపైకి రావడంతో ట్రాఫిక్ జాం అవుతుందనే ఆందోళన కన్పించింది. కానీ బండి సంజయ్ వేలాది మంది కాషాయ దండుతో హైవేకు ఒకవైపు మాత్రమే.... క్రమశిక్షణతో అటు పాదయాత్ర రక్షక దళం, ఇటు పోలీసుల సాయంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాదయాత్రను కొనసాగించడం విశేషం. ఈ విషయంలో పోలీసులకు పూర్తిగా సహకరించాలని, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పదేపదే బండి సంజయ్ కోరడం గమనార్హం. ఫలితంగా విద్యార్థులకు, వాహనదారులకు పెద్దగా ఇబ్బంది లేకుండా హైవేపై సాఫీగా పాదయాత్ర సాగింది.కోనారావుపేటలో తేనెటీగల కలకలం... లెక్క చేయని బండిసంజయ్ అసలే ఎండా కాలం... 40 డిగ్రీల దాకా ఎండ. మధ్యాహ్నం చెమటలు కక్కుతున్నా లెక్క చేయకుండా బండి సంజయ్ జోష్ తో నడవటం చూసి కాషాయ శ్రేణులంతా మేము సైతం అంటూ అడుగులో అడుగు వేసుకుంటూ కదం తొక్కారు. రామడుగు మండలం కోన్ రావుపేట వద్దకు రాగానే.. అక్కడ భారీ ఎత్తున జనం రావడం....భారీ ఎత్తున డీజే సౌండ్ తో కోలాహలం నెలకొనడం... ఆ జోష్ లో కొందరు కార్యకర్తలు డ్రోన్ ఎగరేయడం... అక్కడే చెట్టుపైనున్న తేనెతుట్టె కదిలి అందులోనుండి తేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు, మరో ముగ్గురు కాషాయ శ్రేణులు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స ఇప్పించారు. అయితే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం తేనెటీగల దాడి చేయకుండా అప్రమత్తమయ్యారు. కాసేపు రోడ్డు పక్కనే ఉన్న బెంచిపై ఆగి సేదదీరారు. పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన అంబులెన్సులో ఉన్న డాక్టర్లు వచ్చి బండి సంజయ్ ను రోటీన్ హెల్త్ చెకప్ చేశారు. కొద్ది నిమిషాల తరువాత అంతా సద్దుమణగడంతో మళ్లీ బండి సంజయ్ తన పాదయాత్రను యాధావిధిగా కొనసాగిం చారు. సాయంత్రం 7 గంటలకు దొంగలమర్రి ఎక్స్ రోడ్ వద్దకు చేరుకున్నారు.

# చలో హైదరాబాద్ పారిశుద్ధ కార్మికులు...

మేకార్తి దినపత్రిక మార్చి 15
గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో చలో హైదరాబాద్ 17వ తారీకు పారిశుద్ధ కార్మికుల హక్కుల పోరాటం గురించి హైదరాబాద్ వెళ్తున్నాం పెండింగ్ వేతనాలు చెల్లించాలి అట్లనే మాకు సీతక్క ఇచ్చిన హామీల ప్రకారం మెయిన్ పేస్టు ద్వారా వేతనాలు చెల్లించాలి పెంచిన వేతనాలు వచ్చే నెలలో ఫస్ట్ ఒకటో తారీకు నెల వేతనాలు చెల్లించాలి మాట తప్పి గ్రామపంచాయతీ తరఫున వేతనాలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది దాని ప్రకారం ఫెలో హైదరాబాదు మా అక్కుల పోరాటం ఇక్కడి వరకు ఆగదు ఎక్కడికైనా వెలుతాం సిఐటియు ఆధ్వర్యంలో నాటు నుండి నేటి వరకు పారిశుద్ధ కార్మికులు డిమాండ్స్ కార్మికులకు రావలసినటువంటి హక్కుల కొరకై ఉద్యమం స్టార్ట్ చేసినప్పుడల్లా పాలకవర్గాలు సన్మానాలతో సరిపెడుతున్నారు అయ్యా సన్మానం అనగానే సంకలు కొడుతున్నారని నేడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం గాని ప్రజా పాలకులు గాని అనుకుంటున్నారు కానీ పరిశుద్ధ కార్మికుల పొట్ట కొడుతున్నారని విషయం మరిచిపోతున్నారు ఆఖరికి రాంచటం మొక్కితివారని దేవుడు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అక్కరకు రాణి జీవితం కుటుంబాన్ని పోషించలేని వేతనం ఉద్యోగ భద్రత లేని ఉద్యోగం కనీసం ఇన్సూరెన్స్ కల్పించని ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి ఏ ప్రభుత్వం వచ్చినా ఒక ముఖ్యమంత్రి 30 రోజుల ప్రణాళిక అంటే మరొక ముఖ్యమంత్రి 99 రోజుల ప్రణాళిక అంటారు గ్రామాల్లో ఉన్న సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎవరికి నచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు పరిశుద్ధ కార్మికులను ఈ సన్మాన కార్యక్రమం ప్రభుత్వం ఎందుకు తలపెట్టింది అంటే రేపు 17వ తారీకు రోజున చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంది కనుక ఇలాంటి కార్యక్రమాలు చానెసక్యంగా తెలివితో అధికార పార్టీ పరిశుద్ధ కార్మికులను మభ్యపెట్టడానికే నేల మీద నిప్పు కలిగినట్టుగా ఆరు నెలల జీతం ఉన్నవారికి మూడు నెలల జీతం మూడు నెలల జీవితంలో ఉన్నవారికి ఒక్క నెల జీతం మంచి గ్రామపంచాయతీలు అయితే సర్పంచ్ సెక్రటరీ మంచివారైతే 300 జీతం కూడా క్లియర్ చేసినారు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అందుకని ఇది గమనించినటువంటి పరిశుద్ధ కార్మికులు అందరూ కూడా దయచేసి 17వ తారీకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మాయమాటలకు కడుపునిండదు గల్లిబెల్లి కథలు చెబుతున్నటువంటి ప్రజా పాలకుల వ్యవహారాలు తిప్పుకొట్టాలని పరిశుద్ధ కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంజాగౌడ్ కోశాధికారి బరిగెల బిక్షపతి ఉపాధ్యక్షురాలు సకులవ్వ ఎల్లవ్వ రాములు బోదయ్య నరసింహులు రాజనర్సు దేవయ్య ఎల్లవ్వ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు .

# కాకతీయ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

**- నేదునూరి కనకయ్య తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 15.

ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు.సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు



డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు.ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి,బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# మన ప్రజాప్రతినిధి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నూతన సర్పంచ్ జలగం అరవింద్ రావు

మేకార్తి దినపత్రిక మార్చి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



సమాజ శ్రేయస్సు కోసం వార్తా సంస్థలు నిరంతరం కృషి చేయాలని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 'మన ప్రజాప్రతినిధి' పత్రిక మరియు టీవీ ఛానల్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 'మన ప్రజాప్రతినిధి' పత్రిక నిరంతరం ప్రజా పక్షాన నిలుస్తూ, బాధ్యతాయుతమైన జర్నలిజం సాగిస్తోందని కొనియాడారు. సామాజిక బాధ్యతతో పనిచేసే పత్రికలు, టీవీ ఛానళ్లకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని తెలిపారు. తన చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పత్రికా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**పాల్గొన్న ప్రతినిధులు:**

ఈ కార్యక్రమంలో 'మన ప్రజాప్రతినిధి' జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పులి మల్లేశం, సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ శ్రీనివాస్, వివిధ వార్డు సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు మరియు ఆశా వర్కర్లకు సన్మానం

మేకార్తి దినపత్రిక మార్చి 15 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యచరణ భాగంగాఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ కార్మికులకు మరియు ఆశా కార్యకర్తలకు కార్యాలయ సిబ్బందికి వారు చేస్తున్న సేవలను గుర్తించి వారికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు అందరూ కలిసి వారిని శాలువాలతో సన్మానించినారు

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

మేకార్తి దినపత్రిక మార్చి 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన దొమ్మాట రాకేష్ ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని అన్నయ్య శేఖర్ స్నేహితులు ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి 9000 రూపాయలు అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రాకేష్ ప్రమాదశవాత్తు మృతి చెందడం బాధాకరం అని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో భూమని బాబు, భూమని మహేందర్, జంగిటి శ్రీకాంత్, జంగిటి ప్రసాద్, బందరుకంటి సురేష్, కాత ప్రశాంత్, జంగిటి శ్రీనివాస్, ఏలూరి రాజేందర్, గోనెపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## బీసీ విద్యార్థి సంఘం పోరు దీక్ష

మేకార్తీ దినపత్రిక నిజామా బాద్ జిల్లా ఇన్చార్జ్ కె నాగేష్



ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపుతో విద్యార్థి సంఘంరాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోఈరోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న ఫీజు పోరు దీక్షలో పాల్గొనడానికి బయలుదేరిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ డబ్బులు విడుదల కాకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే ఫీజు రియబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్. కొయ్యాడ శంకర్ బగ్గలి అజయ్ చంద్రకాంత్.సాయన్న బసవ దయానంద్. సందేశ్ సందీప్. నరేష్. శివ. కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మార్చ్ 15 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం వేములవాడ పట్టణంలో ఆరే క్షత్రియ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన "శివాజీ నిత్యన్నదాన సత్రం, భవన" నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భవన నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు

## పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం శానిటైజర్ పంపిణీ.

మేకార్తి దినపత్రిక మార్చి 15 గంభీరావుపేట మండల రిపోర్టర్






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు పారిశుద్ధ కార్మికులకు శానిటైజరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఎంపీ ఓ సుధాకర పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ దేవలక్ష్మి, జ్యోతి,సుమలత, వార్డు సభ్యులు శంకర్ దేవయ్య అంజయ్య రాములు శ్రీను పంతం లక్ష్మి ఆరుట్ల లక్ష్మి దొమ్మాట వెన్నెల, తో పాటు వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లద్నూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక మార్చి 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

లద్నూర్ గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి 54మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు.20మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ కొరకు 5మందిని హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఆపరేషన్ చేసి ఇంటి వద్ద సురక్షితంగా చేర్చుతామని డాక్టర్ తెలిపారు. మిగతా కి దశల వారిగా ఆపరేషన్ పూర్తి చేయబడును.ఇట్టి కంటి వైద్య శిభిరానికి సహకరించిన సర్పంచ్ కి,వార్డ్ మెంబెర్స్ కి,ఇరుటం సంజీవ్ కి గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- ధాన్యం దుర్వినియోగం,అక్రమ నిల్వలపై చర్యలు తప్పవు**
**- పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి**
**- సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సునీత రెడ్డి సమీక్ష**




మేకార్తి దినపత్రిక

రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏ విధమైన అక్రమాలు,నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్ అన్నారు.వనపర్తి మార్చి-14 శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. జిల్లా పరిధిలోని సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ,బాలాజీ,వనపర్తి సీఐ,రత్నం,కొత్తకోట సీఐ, రాంబాబు,జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో చేరేది ??

**- విద్యార్థులు చదువుకోవడానికా పనిచేయడానికా ?**
**- కొల్చారం గురుకుల పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి**

మేకార్తి దినపత్రిక

విద్యార్థులకు పనులు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు.. ఎలా చేసుకో వాలో నేర్పిస్తున్నారు. గురుకుల పాఠశాలలో సిబ్బంది ఉన్న పిల్లలతో పని చేయించడం అంటే వారికి ఇప్పటినుంచి పనులు ఎలా చేసుకోవాలో ఉపా ధ్యాయులు శిక్షణ ఇస్తున్నట్లుగా ఉంది. ఒకవైపు బాల కార్మిక చట్టం అమల్లో ఉన్న 12 సంవత్సరా లలో పిల్లలతో పని చేయించుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తారు. అదే పిల్లలతో పని చేస్తున్న ఉపాధ్యాయులపై ఎందుకు కేసులు నమోదు చేయవద్దు... ఒక్కసారి మేధావి వర్గాలు ఆలోచించాలి. విద్యార్థులు చదువుకోవా ల్సింది కానీ పని చేయవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది. దీనికి నిదర్శనమే మెదక్



జిల్లా మండలం కొల్చారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులచే పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పనిచేయిస్తున్నాడు. మెదక్, సంగారెడ్డి తో పాటు వివిధ జిల్లాల నుండి విద్యార్థులను తమ తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదువుకొని ప్రయోజకులు కావాలని మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశా లలో చదివిస్తున్నారు కానీ అక్కడి పరిస్థితి వేరుగా ఉంది. విద్యార్థుల చేత పాఠశాల ఆవరణలో గడ్డి పిచ్చి మొక్కలతోపాటు చెత్తను ఆరు నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థుల చేత పని చేయిస్తు న్నారు ఇది స్వయంగా ప్రిన్సిపాల్ దగ్గరుండి విద్యా ర్థులతో గమనార్హం.

# త్రివేణీ రాజేశ్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బండారి గూడెం శ్రీరంగాపురం గ్రామంలో శనివారం తోలం సుగుణ సారయ్య దంపతుల కుమారుడు రాజేష్ వివాహము త్రివేణి తో ఘనంగా జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ



ముఖ్యఅతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి వివాహ జీవితంలో అడుగు పెడుతున్న నవ దంపతులకు శుభాకాంక్షలు మరియు ఆశీర్వచనాలను అందజేసినారు వీరు ఇరువురు మంచి విద్యావంతులుగా సమాజంలో గొప్ప స్థాయిలో ఉండి విజ్ఞాన వంతులుగా వారి తల్లిదండ్రుల చేత తీర్చిదిద్దబడి నేడు సమాజంలో గౌరవ స్థానంలో ఉన్నారని వారు వైవాహిక జీవితంలో అన్యోన్య దాంపత్యం జీవితంలో ముందుకు కొనసాగాలని మనసారా ఆశీర్వదించారు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా కొనియాడుతూ విద్యావంతులుగా వారి పిల్లలను తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసినందుకు మంచి జీవితాన్ని సమాజంలో మంచి పౌరులుగా జీవించే యోగ్యతను కల్పించినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళలు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించినారు వీరితోపాటు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వైవాహిక జీవితంలో సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సామాజిక సేవలో ముందుకు కొనసాగే విధంగా దంపతులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ కోరినారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ల మధ్య గ్యాస్ బుకింగ్ కు 45 రోజుల గడువు పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన కొనసాగింపు.

మేకార్తి దినపత్రిక

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు కేంద్రం బుకింగ్ నిబంధనల్లో కీలక మార్పు చేసింది. ఇప్పటికే రెండు సిలిండర్ల మధ్య బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచిన సర్కారు తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడువును ఏకంగా 45 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతమున్న 25 రోజుల నిబంధ ననే కొనసాగనుంది. ఏదేమైనా కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనతో గ్రామీణ ప్రాంతాల్లోని పెద్ద కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. 5 గురి కంటే ఎక్కువ మంది ఉండే కుటుంబానికి నెలలోపే ఒక గ్యాస్ సిలిండర్ అయిపోయే క్రమంలో మిగతా రోజులకు ఎలా అన్నది ప్రశ్నార్థకం కానుంది. కాగా,




గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ ను నిరోధించడానికే బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచినట్లు రెండు రోజుల క్రితమే కేంద్రం తెలిపింది. గతంలో 55 రోజులకోసారి గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారు.. ఇటీవల 15 రోజులకే గ్యాస్ బుకింగ్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికొచ్చిన నేపథ్యంలోనే నిబంధనలు కఠినతరం చేసినట్లు వెల్లడించింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన, అనంతుల రమేష్ గౌడ్

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం ఈనాడు రిపోర్టర్ దొంతి సుమన్, దొంతి సంతోష్, దొంతి సతీష్ గౌడ్ ల సోదరుడు దొంతి సులోచన -శ్రీనివాస్ గౌడ్ ల కుమారుడు కార్తీక్ గౌడ్ వివాహం నర్సంపేట మండలం ద్వారక పేట గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బూర్గు స్వరూప -కట్టయ్య గౌడ్ ల కూతురు సాయి రచన తో శ్రీ ద్వార కన్వెన్షన్ హాల్ లో శనివారం జరిగింది.ఈ వివాహనికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా నాయకులు గూని సాంబయ్య గౌడ్,దూపటి సుమన్ గౌడ్,దొంతి సతీష్ గౌడ్,సంతోష్ గౌడ్,గోపగాని నాగరాజు గౌడ్,గోపగాని చరణ్ గౌడ్,ధోనికెల వెంకట్ గౌడ్,గాదెగోని కుమార్ గౌడ్,బూర్గు సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

## పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సందడి

మేకార్తి దినపత్రిక



మందమర్రి లోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలు సింగరేణి హై స్కూల్ కార్మెల్ హై స్కూల్ తవ్వకల్ హై స్కూల్ మందమర్రిలోని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందే వచ్చారు తల్లిదండ్రులు మరియు స్కూలు ఉపాధ్యాయులు స్కూల్ బస్సులలో అలాగే తల్లిదండ్రులులో బైక్ లపై తీసుకొచ్చి పరీక్షా కేంద్రంల వద్ద దింపడం వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం చాలా సందడిగా మారింది పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు అలాగే మెడికల్ సిబ్బంది కేంద్రాలలో ఉన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ఉన్నారు అలాగే మందమర్రి లోని ప్రముఖ మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ పోలీ సుజాత వారి స్కూల్ పదో తరగతి విద్యార్థులకు పెన్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ ఇచ్చి వారి విద్యార్థులకి ఎగ్జామ్ బాగా రాయాలని సూచనలు సలహాలు విద్యార్థులకు ఇచ్చారు

# ఎంపీ వద్దిరాజు దివంగత పొదిల విజయలక్ష్మీకి ఘన నివాళులు

మేకార్తి దినపత్రిక



ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మీ శుక్రవారం దివంగతులయ్యారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు,కాపు జేఏసీ ఛైర్మన్ చందు జనార్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితర ప్రముఖులు శనివారం ఉదయం వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ విజయలక్ష్మీ అంతిమయాత్రలో పార్థివదేహాన్ని ఉంచిన పాడేను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.దివంగత విజయలక్ష్మీ భర్త దేవేందర్, కుమారుడు రవికుమార్,కుమార్తె శైలజ, వారి కుటుంబ సభ్యులను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు,జనార్ధన్, రామారావు, పోలీస్ అధికారులు రామోజీ రమేష్,సాధుల సారంగపాణి,ఎక్సైజ్ శాఖ అధికారి శ్యామ్,బీఆర్ఎస్ నాయకుడు బచ్చు విజయ్ కుమార్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## చైర్మన్ ఇంగిలే రామారావు

మేకార్తి దినపత్రిక

ఇల్లంతకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. బ్రహ్మోత్సవాల



సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశమున్నందున ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నామని, దేవాలయానికి రంగులు వేయిస్తున్నామని చెప్పారు.ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6న ఏకాంత సేవతో ముగుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో ప్లాస్టిక్ నిషేధం అమలు

**పర్యాటకులు ప్లాస్టిక్ రహిత అడవుల పరిరక్షణకు సహకరించాలని సూచన**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద అటవీశాఖ అధికారులు ప్లాస్టిక్ ఫ్రిస్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం అడవి ప్రాంతంలోకి ప్రవేశించే



వాహనాలను చెక్పోస్ట్ వద్ద ఆపి తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వస్తువులను గుర్తించి వాటి గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. నల్లమల టైగర్ రిజర్వ్ లో ప్లాస్టిక్ వినియోగం వల్ల వన్య ప్రాణులకు మరియు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులు తెలియజేశారు. అడవుల గుండా శ్రీశైలం ప్లాస్టిక్ రహిత అడవుల పరిరక్షణకు సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, ప్లాస్టిక్ ఫ్రిస్కింగ్ స్పెషల్ టీం, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా గారి ఆదేశాల మేరకు సీసీ రోడ్లు కు టెంకాయ కొట్టి ప్రారంభించిన మండల ప్రెసిడెంట్ దుర్గారెడ్డి

మేకార్తి దినపత్రిక



ఇసోజీపేట్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎల్ విజేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రవికుమార్, వార్డ్ నరేంద్ర మెంబెర్స్, మరియు పుల్కల్ మండల్ అధ్యక్షులు దుర్గ రెడ్డి, రాంచంద్ర రెడ్డి నాయకుని గోవర్ధన్ గారు, ఎస్ గణపతి కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ రవి కుమార్ మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య , పార్టీ సీనియర్ నాయకులు సుకెందర్ రెడ్డి టీ యాదయ్య, లక్ష్మణ్ రెడ్డి, ఎండీ చంద్ పాషా, పండరి ఎండీ అక్బర్ ఎం రాజు, వి రాములు, జె సతీష్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు

## సర్పంచ్ పై తప్పుడు ఆరోపణలు సరికాదు.

- ప్రజా పాలన పేరు చెప్పుకుంటూ ప్రభుత్వం గ్రామాభివృద్ధి నిధులను విడుదల చేయడం లేదు...
- 7వార్డు మెంబర్ కోర్ర సువాలి...

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచ్ యాట సుధాకర్ పై కొందరు అధికార పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకొని చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని ఏడవ వార్డ్ నెంబర్ కోర్ర సువాలి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రజా పాలన పేరు చెప్పుకుంటూ కనీసం గ్రామ అభివృద్ధికి కోసం ఎలాంటి నిధులను విడుదల చేయకపోవడం సిగ్గుచేటనీ అన్నారు. అయిన గ్రామంలో ఉన్న సర్పంచులు అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని కొందరు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని ఇప్పటికైనా జల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్ల విస్తరణ కరెంటు పోల్స్ లను ఏ ఒక్క వెహికల్ కు తగలకుండా పెద్ద పోల్స్ వేయడం జరుగుతుంది. అందులో భాగంగా కాంట్రాక్టు చేస్తున్న వ్యక్తి ఆలస్యం జరుగుతుంది. జల్లి తండ అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని కొందరు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం



చేయడం సబబు కాదని సర్పంచ్ కరెంట్ ఏఈ తో మాట్లాడి పాత కేబుల్ తీసేసి కొత్త కేబుల్ లైన్ వేయడానికి కృషి చేయడం జరుగుతుందని ఇది గమనించిన తండావాసులు ఆరోపణలు చేసిన వ్యక్తి పై విమర్శలు చేస్తున్న పట్టనట్లు వ్యవహరిస్తూన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ పై ఆరోపణలు మానుకోవాలని లేదంటే తండావాసులు బుద్ధి చెప్పాల్సిన అవసరం వస్తుందని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా తమ ప్రభుత్వమే ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేలా వారి నాయకులకు చెప్పి గ్రామాభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేయాలి తప్ప అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచ్ లపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారు. ముందు ముందు కూడా చీదరించుకోకుండా అభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. గ్రామంలో మొత్తం వీధి వీధినా ఏర్పాటు చేసిన వీధిలైట్లు మరియు తండాలో వెలుగుతున్న వీధిలైట్లను చూపుతున్న ఏడవ వార్డు మెంబర్ కోర్ర సువాలి.

## జిల్లా. జోగిపేట్ లోవామ్మో.. పొట్టు పొట్టు కొట్టుకున్నార.

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లాలో మహిళలు పొట్టు పొట్టు కొట్టుకున్నారు. జోగిపేటలో డ్వాక్రా మహిళల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. బ్యాంకు రుణాల వాయిదాల చెల్లింపుల విషయంలో తలెత్తిన వివాదంతో కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు మహిళలు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## నల్లమలలో దత్తత గ్రామాల అభివృద్ధిపై ఆరా తీసిన గవర్నర్

- గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర చర్చ

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అధికారులతో సమగ్ర చర్చ నిర్వహించారు. ఆయన శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో భాగంగా అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని టూరిజం మృగవాని గెస్ట్ హౌస్ లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల అడవుల్లో గవర్నర్ దత్తత తీసుకున్న చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సోలార్ విద్యుత్ తాగునీటి సదుపాయాలు నిధుల వినియోగం ఇందిరమ్మండ్ల నిర్మాణాలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల తదితర వివరాలు జిల్లా కలెక్టర్ మాధవ సంతోష్ గవర్నర్ కు వివరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న సహజ వనరులు, జలపాతాలు, వన్య మృగాలు, చారిత్రక కట్టడాలు అదేవిధంగా ఏకో టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలపై అధికారులు గవర్నర్ కు సమాచారం అందించారు. ఈ సందర్భంగా నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సెంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రం తన జ్ఞాపికగా జిల్లా కలెక్టర్ సంతోష్ రాష్ట్ర గవర్నర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ఆర్డిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

- డీసీసీ అధ్యక్షులు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈసంపల్లి బుచ్చయ్య గృహానికి ధర్మారం గ్రామానికి చెందిన ఈసంపల్లి బుచ్చయ్య కుమారుని వివాహ వేడుకకు వారి నివాసానికి వెళ్లి, వరుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభమస్తు గార్డెన్స్ (భీమారం) సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన చింతల సమ్మయ్య కుమార్తె వివాహనికి భీమారం లోని శుభమస్తు గార్డెన్స్ లో హాజరై వధూవరులను దీవించారు. గవిచెర్ల సర్పంచ్ సదయ్య నివాసానికి సంగెం మండలం గవిచెర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య కుమార్తె వివాహం రేపు ఉన్న నేపథ్యంలో నేడు వారి నివాసానికి వెళ్లి సదయ్య కుటుంబసభ్యులను వధువుకు కలిసి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్.ఆర్.ఎస్.గార్డెన్ (హంటర్ రోడ్) గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన దూలం పవన్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు సంబరాలు నరేంద్ర మోడీకి పాలాభిషేకం

మేకార్తి దినపత్రిక



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం కింద 22వ విడతగా దేశం మొత్తం 18,600 కోట్లకు పైగా రూపాయలను 2000 రూపాయల చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
వాంకిడి మండలంలోని రైతుల ఆధ్వర్యంలో బిజెపి వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేశ్ మరియు మండల యువ నాయకులు దుర్గం ప్రశాంత్ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా బిజెపి నాయకులు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ?6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం వల్ల రైతులకు కొంత వరకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనరల్ సెక్రటరీ రామగిరి విశాల్ మేంగ్రే శ్రీకాంత్ ఉపాధ్యక్షులు దేనవేని గొల్ల , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దుర్గం వానేష్ , సీనియర్ నాయకులు రాజేశ్వర్ వెంకటయ్య , గూలబ్ ఆకాశ్, నిఖిల్, నాగేశ్, నాగరాజ్ మరియు నాగ రైతు సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫ్రాన్స్ ఫార్మర్ పునర్నిర్మాణం కోసం అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

- ఇచ్చిన మాట ప్రకారం హామీ నెరవేర్చుకున్నాడని గ్రామస్తులు

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి 1979లో మహేంద్ర కరెంటు సౌకర్యం కల్పిస్తే గ్రామ విస్తరణ జరిగి అసౌకర్యంగా ఈ ట్రాన్స్ ఫార్మర్ ఊరు మధ్యలోకి రావడం వల్ల ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రమాదకరంగా గ్రామ మధ్యలో ట్రాన్స్ఫార్మర్ ఉండి ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం కోసం మాచారం గ్రామానికి వచ్చినప్పుడు ట్రాన్స్ఫార్మర్ తానే స్వయంగా చూసి నేను గెలిచిన తర్వాత ట్రాన్స్ఫార్మర్ నుండి గ్రామస్తులకు రక్షణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ట్రాన్స్ఫార్మర్ వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా దాని ఎత్తును పెంచి సౌకర్యం అందంగా ఉండే విధంగా పునర్నిర్మాణం జరగాలని అధికారులను ఆదేశించడంతో ఈరోజు మాచారం గ్రామంలో పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంత ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాగమయ్య దేవాలయానికి భూమిపూజ నిర్వహించిన, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నాగమయ్య దేవాలయానికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించడం జరిగింది. లింగాపురం గ్రామానికి చెందిన గుర్రం సాంబయ్య - బుచ్చమ్మ దంపతులు దేవాలయం నిర్మాణానికి స్థలం ఇవ్వగా లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ తమ తల్లి గారైన క్రీశే,, తప్పేట లక్ష్మి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో దేవాలయం నిర్మించడానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ పురం అనిత రాంబాబు,చిన్న గురిజాల సర్పంచ్ రాగిరి కమలాకర్,విభూది శివకుమార్,మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ మేరుగు యాకయ్య,దుంకదువ్వ రంజిత్,గోపతి కొమురయ్య,తలబోయిన రాజు,వెంగళదాసు రామ్మూర్తి,లక్ష్మినారాయణ, ఎలుగోయ అశోక్,ఇందూరి రాజు,ముత్యాల శ్రీనివాస్,నామోజు భాస్కర్,బ్రాహ్మచారి,రాయరాకుల కర్ణాకర్,ఆరెల్లి కుమారస్వామి,బొడ్డుపెల్లి కుమారస్వామి,చీకటి చిరంజీవి,తప్పేట సూరయ్య, స్వామి,కారోబార్ లచ్చన్న,ఎఫ్ఏ తప్పేట రమేష్,చిప్ప భీమరాజు,బొంత బిక్షపతి,తాళ్లపెల్లి కట్టయ్య,తప్పేట చరణ్,పూజారులు శివకృష్ణ చారి,కౌశిక్,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవస్థాన నిర్మాణానికి విరాళం

- లక్ష 116లు విరాళం ఇచ్చిన బూర మనోహర్ గౌడ్

మేకార్తి దినపత్రిక



గౌడ కులస్థుల ఆరాధ్యదైవమైన రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో రాణిస్తారని విశాంత్రి ఆర్టీవో బూర మనోహర్ గౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేం ద్రంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర, రేణుక ఎల్లమ్మ దేవత దేవాయంను పరిశీలించి తన కుటుంబం తరుపున రూ. లక్ష 116లు విరాళంగా ఆలయ కమిటీ బృందంకు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దేవత దేవాలయం ప్రతి గ్రామంలో నిర్మించుకొని నిత్యం ఆరాధన చేస్తే అమ్మవారి అనుగ్రంతో చేసే ప్రతి పనిలో రాణిస్తారని అన్నారు. గీత కార్మికులకు ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహంతో విద్యార్థులు విద్యలో, వ్యాపారులు వ్యాపారంలో, రైతులు వ్యవసాయ రంగాల్లో రాణిస్తారు. అందరు భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అనుగ్రహంకు పాత్రులు కావాలన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగే ప్రతి ఉత్సవంలో పాల్గొంటాని బూర మనోహర్ గౌడ్ అన్నారు. ఆయనతో పాటు పొగాకుల రమేష్గౌడ్, బూర మహేంద్రర్, గుర్రం ప్రభాకర్ వల్లాల రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు కొండముచ్చు వేషధారణ

- పంటలను ధ్వంసం చేస్తున్నడంతో బెంబేలెత్తిపోతున్న రైతులు

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో నల్లమల ప్రాంత గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లపై పడి ప్రజలను గాయపరచడమే కాకుండా వ్యవసాయ పొలాల్లో పంటలను కూడా ధ్వంసం చేస్తుండడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల దాడుల భయంతో మారిపోయాయని ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోకి ప్రవేశించిన కోతులను తరిమికొట్టేందుకు కొందరు కొండముచ్చు వేషధారణలు వేసి ప్రయత్నిస్తున్న కూడా ఫలితం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదను నివారించడం కోసం ప్రభుత్వం వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. మరొక 20 రోజుల్లో పాఠశాలలకు ఎండాకాలం సెలవులు రావడంతో విద్యార్థులు కూడా గ్రామాల్లోకి వస్తారు. కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు ఇవ్వాలి

**- పెండింగ్ ఉపాధి హామీ బిల్లులు ఇవ్వకపోతే ఎలా పని చేయాలి**
**- పని ప్రదేశాలలో కనీస ఎంసౌకర్యాలు కల్పించాలి**
**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు డిమాండ్**

మేకార్తి దినపత్రిక

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 8 వారాల నుండి పెండింగ్ లో ఉన్నావు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని, ఉపాధి హామీ బిల్లులు ఇవ్వకపోతే ఎలా పని చేయాలి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో పలు గ్రామాలలో పర్యటించడం పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగిందిలిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి నాయకురాలు సునీత, రాజమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ మని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు....





## సేఫ్టీ ఎక్కడ.... ప్రమాదం జరిగితే బాధ్యులెవరు....?

మేకార్తి దినపత్రిక



భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు సందర్భంగా సారపాక ప్రధాన ముక్కు ద్వారానికి రంగులు వేస్తూ ఉన్నారు. సదర్ కాంట్రాక్టర్ ఎటువంటి సేఫ్టీ లేకుండా నిర్లక్ష్యంగా రంగులు వేసే వర్కర్లకు సేఫ్టీ ప్రికాషన్స్ పాటించకుండా పనులు చేపిస్తూ ఉన్నాడు. పైనున్న వ్యక్తి పొరపాటున జారిపడితే ప్రమాదంలో అతను మృతిచెందితే బాధ్యులు ఎవరు. సేఫ్టీ ప్రకాశం పాటించకుండా నిర్లక్ష్యంగా పనులు చేపిస్తున్న సోదర కాంట్రాక్టర్ పై తగిన చర్యలు చేపట్టాలని మరోసారి ఇటువంటి సంఘటనలు కొనరావడం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు పలువురు కోరుతున్నారు. అంత ఎత్తులో పని చేస్తున్న కార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు గాని సూచనలు గాని ఇవ్వకుండా కేవలం నామమాత్రంగా నిచ్చెన పై ఎక్కించి రంగులు ద్వితీయ కార్యక్రమం చేపట్టారు. ఇది ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు వినిపిస్తూ ఉన్నాయి. కార్మికులంటే వారి ప్రాణాలంటే లెక్క లేదా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన తాటి

మేకార్తి దినపత్రిక




దమ్మపేట మండలం గడుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అద్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు. అలానే మన అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారి ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతున్నాయని అన్నారు.

## కోదండ స్వామి ఆలయానికి వేలం ద్వారా రూ.1.69 లక్షల ఆదాయం

**- ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వేలం పాట**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ లింగాల మండల కేంద్రంలో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వేలంపాట భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టిందని ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెలలో జరిగే శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆవరణలో టెంకాయల విక్రయం మరియు తైబజార్ హక్కుల కోసం శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో టెంకాయల విక్రయం హక్కు రూ. 1,31,000 లకు అదేవిధంగా తైబజార్ హక్కుల కోసం రూ. 38,000 లకు కైవసం చేసుకున్నారని శ్రీరామ స్వచ్ఛంద సంస్థ సేవ నిర్వాహకులు తెలిపారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఇట్టి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు దుర్మరణం

మేకార్తి దినపత్రిక



మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ను అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్పై ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులు హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి వాసులుగా తెలిసింది.

## " పటాన్ చెరులో దారుణం.. నిద్రిస్తున్న జంటను హత్యచేసిన దుండగులు

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న దంపతులను గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దొంగచింత తండాకు చెందిన సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) దంపతులు జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం నగరానికి వలస వచ్చారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో వాచ్‌మెన్లుగా చేరి, అక్కడే నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం పనుల కోసం వచ్చిన నిర్మాణ సిబ్బంది, దంపతులు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ జంట హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది

## మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ తో మొక్కలు నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ మౌనిక దంపతుల అబ్బాయిలు అర్జున్ ఆదిత్య, అమ్మాయి అక్షర వారి జన్మదినామ పురస్కరించుకొని నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పర్యావరణం పరిరక్షణ కొరకు పచ్చని చెట్లు పెరిగి మంచి వాతావరణం అందించాలన్న ఉద్దేశంతో సైనికుడు చింతకింది శివకృష్ణ ఇంటి ఆవరణంలో మారేడు నేరేడు ఉసిరి గణపాల మొక్కలను నాటించి పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు శివకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ సమ్మయ్య మా ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉంది. మా ముగ్గురు పిల్లల జన్మదిన సందర్భంగా మాతో మొక్కలను నాటించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేయడం యువతకు ఆదర్శంగా ఉంటుంది. ఇతని సేవ దేశానికి ఆదర్శనీయమని సమ్మయ్యను అభినందించారు.

## నిరు పెద కుటుంబానికి కంఠ రెడ్డి చేయూత



మేకర్తి దినపత్రిక15 మార్చ్ మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము రిపోర్టర్ రాము.

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం కల్వకుంట సర్పంచ్ అందె కొండల్ రెడ్డి గారి ద్వారా నిరుపేద కుటుంబం కర్రెల్ల లక్ష్మీ కూతురు వివాహం అని తెలుసుకొని స్పందించి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డిగారు .5000 రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు . ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ శ్యామలమల్లేశం వార్డు మెంబర్లు మహిపాల్ , లక్ష్మణ్ , హాజీ, జోగేల్లి రాజు ,రాము , స్థానిక నాయకులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులకు మెరుగైన వైద్య శిబిరం





మేకార్తి దినపత్రిక మార్చి 15 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బశీదనకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఈ కార్యక్రమంలో భాగంగా బదనకల్ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ పారిశుద్ధ కార్మికులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్ , తో పాటు వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com